www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 15 ఫిబ్రవరి 2024
5

ఆరోగ్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-మండపేట

ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షసేవలను సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక హరిజనపేట వద్ద ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో 7, 8 వార్డు ప్రజల కోసం ఏర్పాటు చేసిన వైద్య సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిపి, షుగర్, ఎముకలు, కంటి పరీక్షలతోపాటు గర్భిణీ స్త్రీలను సుమారుగా 300 మందిని రామచంద్రపురం డివిజన్ అధికారి డాక్టర్ ప్రశాంతి, వైద్యులు రమ్య లక్ష్మి, కన్యాకుమారి, పవన్, కోటేశ్వరరావు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ హెల్త్‌సెంటర్‌లో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్

సృజనాత్మకతకు ఇన్‌స్పైర్ పోటీలు దోహదం

- మంత్రి పినిపే విశ్వరూప్
- ఆకట్టుకున్న విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు

ప్రజాశక్తి-అమలాపురం

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత ను వెలికి తీసేందుకే ప్రభుత్వం ఈ ఇన్‌స్పైర్ మనాక్ ఎగ్జిబిషన్, ప్రాజెక్ట్ పోటీలు నిర్వహిస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు.బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఇన్‌స్పైర్ మనాక్ 11వ జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ కం ప్రాజెక్టు పోటీలు–2024 కార్యక్రమంల్లో ఆయన పాల్గొని ఎగ్జిబిషన్ స్టాల్స్, విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలను పరిశీలించారు. అదేవిధంగా ఇన్‌స్పైర్ లోగోను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్‌స్పైర్డ్ రీసెర్చ్ పథకం అనేది చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్దేశించబడిందన్నారు.. పాఠశాల విద్యార్థులల్లో సృజనా త్మకత, వినూత్న ఆలోచనల సంస్కృతిని పెంపొందించడానికి సైన్స్ సామాజిక అను వర్తనాల్లో పాతుకుపోయిన అసలైన ఆలోచనలు ఆవిష్కరణలను లక్ష్యంగా చేసుకోవడం ఈ పథకం యొక్క లక్ష్యమన్నారు. విద్యార్థులలో నిబిడీకృతమైన ఆలోచన శక్తిని వెలికి తీసి సమాజ హిత పరిస్థితులకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్ పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభా పాటవా లను శాస్త్రీయ విద్యా వైజ్ఞానిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించి పోటీలలో గెలుపొంది రాష్ట్ర, కేంద్ర స్థాయి పోటీలకు చేరుకోవాలని ఆకాం క్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఇళ్ల వెంకటేశ్వరరావు, కుడిపూడి సూర్యనా రాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, డిఇఒ. ఎం.కమల కుమారి, జిల్లా సైన్స్ అధికారి జివిఎస్‌సుబ్రహ్మణ్యం, విద్యాశాఖ అధికారులు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డి.దోలామణి రుద్ర, జెడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి రామ్ గోపాల్, పట్టణ అధ్యక్షులు సంసాని నాని, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్

ప్రాజెక్ట్‌లను తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కొలిక్కి రాని టిక్కెట్ల పంచాయితీ

- టిడిపి, జనసేన కార్యకర్తల్లో ఉత్కంఠ
- సీనియర్ టిడిపి నాయకులకు మంగళగిరి పిలుపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఆయా పార్టీల కార్యకర్తల్లో సీటు ఎవరికనే ఉత్కంఠ రోజురోజుకు పెరిగిపోతోంది. వైసిపి మూడు నెలల ముందే అభ్యర్థుల లిస్టులు ప్రకటించగా, టిడిపి జనసేన పొత్తులతో ఫైనల్ లిస్టులు ఖరారు కాకపోవడంతో అసలు సీటు ఎవరికి వస్తుందని ఎవరి వెంట ప్రచారాలకు తిరగాలంటూ కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. ఈ లోపు టిడిపి సీట్లు ఆశించే వారి సంఖ్య రోజు రోజుకు చాంతాడులా పెరిగిపోతోంది. ఇప్పటికే పదిమందికి పైగా రామచంద్రపురం నియోజకవర్గం టిడిపి టిక్కెట్ ఆశిస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు 2019 నుండి ఇక్కడ ఇన్చార్జిగా నియమింపబడ్డ రెడ్డి సుబ్రమణ్యం తనకు తప్ప మరెవరికి సీటు దక్కదని ధీమాతో ఉన్నారు. ఈలోగా మారుతున్న సమీకరణాల్లో జనసేన పార్టీ నాయకులు ఇక్కడ టికెట్ తమకే వస్తుందని ఆశిస్తున్నారు. రెడ్డి సుబ్రహ్మణ్యం తో పాటు, తోట త్రిమూర్తులు అనుచరుడైన రేవు శ్రీను, కాకినాడకు చెందిన డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, సీనియర్ పార్టీ నాయకులు చింతపల్లి వీరభద్రరావు తనయుడు అర్జున్, డాక్టర్ కాదా వెంకటరమణ, బారాపోసియేషన్ నాయకులు పిల్లి మురళీమోహన్, పెంకే సాంబశివరావు, మైనార్టీ బిసి సంఘం నాయకులు యాత్ర నాగేశ్వరరావు, తాజాగా చంద్ర వీర్రాజు చౌదరి పేర్లు వినిపిస్తున్నాయి. కార్యకర్తలు నాయకులు తెగని ఉత్కంఠ తెరదించుతూ మంగళగిరిలో టిడిపి కార్యాలయానికి సీనియర్ పార్టీ నాయకులు గురువారం రావాలంటూ ఆదేశాలు అందినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు రామ చంద్రపురం టిడిపి సీనియర్ పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, రూరల్ నుండి చింతపల్లి వీరభద్రరావు, కొమరిన వీర్రాజు, కె.గంగవరం సీనియర్ పార్టీ నాయకులు సలాది రమేష్, రైతు విభాగం నాయకులు శివ ప్రసాద్, తదితర 50 మంది నాయకులను మంగళగిరి రావాలంటూ ఆదేశాలు అందాయి. ఈనెల 16న టిడిపి ఫైనల్ లిస్టు ఖరారు చేసే అవకాశం ఉండడం నేపథ్యంలో వీరందరి అభిప్రాయాలను తీసుకొని అభ్యర్థులను ఖరారు చేసేందుకు పార్టీకి కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

ఎప్పటికైనా అభ్యర్థులు ఎవరైనది ప్రకటిస్తే కార్యకర్తలు నాయకులకు ఉన్న ఉత్కంఠకు తెరదించినట్లు అవుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చివరికి సీటు ఎవరికి అనేది మరో రెండు మూడు రోజుల్లో తేలనుందని పలువురు వ్యాఖ్యా నిస్తున్నారు. సీట్లు ఎవరికి అనే సస్పెన్స్ కు తెరదించి తే గాని ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికల వేడి మరింత ఊపందుకొనే అవకాశం ఉంది.

గ్రామీణ బంద్ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం

దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న తలపెట్టిన గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. అమలాపురం స్థానిక వడ్డిగూడెంలోని కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు ఏఐటియుసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కెసత్తిబాబు మరియు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగిస్తుందన్నారు వ్యవసాయం, పరిశ్రమలు గనులు విద్యుత్, అటవీ సంపదలను, రవాణా, బ్యాంకులు, ఎలసి తదితర సంస్థలన్నిటిని అదానీ, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్ప చూస్తుంది. కార్పొరేట్ కంపెనీల లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లు తెచ్చింది దీనికి నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా గ్రామీణ బంధు పారిశ్రామిక శ్రమను జయప్రదం చేయాలన్నారు. రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసిన మరొక రూపంలో వాటిని అమలుపరచాలని చూస్తున్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని రైతు, కార్మిక ప్రజా అనుకూల విధానాలకై పోరాడాలని, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక, సంయుక్త కిసాన్ మోర్చాలు పిలుపు ఇచ్చాయన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్ నిర్వహించాలని, పరిశ్రమల అన్నింటిలో కార్మిక సమ్మె జరపాలని నిర్ణయించాయి. అని రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, అసోసియేషన్లు, ఫెడరేషన్లు, వినియోగదారుల సంఘాలు, వృత్తి సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, మహిళా,సాంస్కృతిక సంఘాలు గ్రామీణ బంద్ను పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. **డిమాండ్లు ఇవి..** రైతుల రుణాలు మాఫీ చేయాలి, కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో రైతు వ్యవసాయ కార్మిక కార్మిక సంఘాల నాయకులు పెద్దిరెడ్డి రాము, గడ్డం ప్రభాకర్ రావు,. చెల్లిబోయిన తాతారావు, నిమ్మకాయల శ్రీను, కె.రామకష్ణ, జంపన ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు

సమావేశంలో పాల్గొన్న కార్మిక, ప్రజాసంఘాల నాయకులు

రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

జగనన్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్ట్రార్ ఎస్.శేఖర్ బాబు సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. మండల పరిధి గ్రామాల్లో జరుగుతున్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రక్రియను పారదర్శకంగా చేయాలని సిబ్బందికి సూచించారు. లబ్ధిదారులను అవసరం మేరకు ఉంచుకొని మిగిలిన వారిని తదుపరి రోజు వచ్చేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరికి ఏ విధమైన ఇబ్బంది కలగకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు కుమార్, రాజలక్ష్మి, సూర్య ప్రకాష్, జ్యోతి, రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న సబ్ రిజిస్ట్రార్ శేఖర్ బాబు

చోడపనీడి శ్రీనివాసరావు

సాయం కోసం వినతి

మూత్ర సంబంధిత వ్యాధితో బాధపడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కొత్తపేట

మండలంలో కొత్తపేట పాత రామాలయం వీధికి చెందిన చోడపనీడి శ్రీనివాసరావు కు మూత్ర సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. కొన్ని రోజులుగా పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించు కున్నాడు. అయితే వ్యాధి తీవ్రం కావడంతో అతను రాజమహేంద్రవరంలోని ఒక ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లాడు. ఇతడికి పరీక్షలు నిర్వహించిన వైద్యులు రెండు మేజర్ ఆపరేషన్లు చేయాలని చెప్పారు. ఇందు కోసం రూ.2 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. రోజు వారి కూలి పని చేసుకుని బతికే ఇతనికి భార్య సావిత్రి, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. వైద్యం కోసం రూ.2 లక్షలు ఖర్చు చేసే స్థోమత తమకు లేదని భార్య సావిత్రి విలపిస్తోంది. తమను ఆదుకోవాలని సావిత్రి వేడుకుంటుంది .దాతలు స్పందించి వైద్యం కోసం ఆర్థిఖ సాయం చేసి తన భర్తను బతికించాలని కన్నీరు మున్నీరు అవుతోంది. సాయం చేసేవారు 8106839043 నెంబర్‌కు ఫోన్‌పే పంపాలన్నారు.

కార్టూ'నిజం'

పొంచి ఉన్న ప్రమాదం

శివల మెయిన్ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

నిత్యం రద్దీగా ఉండే శివల- ఎర్ర పోతవరం మెయిన్ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉండటం తో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. కె.గంగవరం మండలంలోని శివల గ్రామానికి ఇటీవల మెయిన్ రోడ్డు ఆధునికరించారు. పాత రోడ్డుకు అంచునమన్న విద్యుత్ స్తంభం రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు రెండు మీటర్లు లోపలికి వచ్చింది. దీంతో అది ప్రయాణికులకు ప్రమాదకరంగా పరిణమించింది. ఇక రాత్రి సమయంలో ఈ విద్యుత్ స్తంభం వల్ల పలువురు ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇక అత్యవసర వాహనాలు వచ్చేటప్పుడు మరింత ప్రమాదాలు జరిగే అవకాశం పొంచి ఉంది. రహదారి భవనాల శాఖ అధికారులు రోడ్డు పనులు పూర్తి చేసినప్పటికీ ఈ విద్యుత్ స్తంభాన్ని తొలగించలేదు. పలు ప్రమాదాలకు కారణం అవుతున్న ఈ స్తంభాన్ని వెంటనే తొలగించాలని. ప్రమాదాలను నివారించే ప్రయాణికులకు రక్షణ కల్పించాలని పరిసర ప్రాంతాల ప్రజలు ప్రయాణికులు రహదారి భవనాల శాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పలు ప్రమాదాలకు కారణం అవుతున్న విద్యుత్ స్తంభం

లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందజేత

ప్రజాశక్తి-మండపేట

లబ్దిదారులకు టిడ్కో ఫ్లాట్ల అప్పగింత కార్యక్రమం బుధవారం మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, వైసిపి నాయకులు కర్రి పాపారాయుడు పాల్గొన్నారు. ఒఎల్‌సి తోట మాట్లాడుతూ మండపేట పట్టణ పరిధిలోని అందరికీ ఇళ్ల పథకంలో భాగంగా స్థానిక గొల్లపుంత కాలనీలోని టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద ఫ్లాట్స్ లో ఉండే ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి మండపేటలో 5 వేల మందికి ఇళ్ళ పట్టాలిచ్చి, నిర్మించుకోవడా నికి గృహ నిర్మాణ రుణాలిచ్చారన్నారు. దురదృష్టవశాత్తు వైఎస్ మరణంతో అందులో సగం మందికి వ్యక్తి గత ఇళ్లు కట్టుకోవాలన్న కోరిక మధ్యలోనే ఆగిపోయిందన్నారు. ఆయన తనయుడు, సిఎం జగన్ తండ్రి ఆశయ సాధన కోసం రాష్ట్రంలో సుమారు 32 లక్షల మందికి స్థలాలు ఇచ్చి ఇళు నిర్మించారన్నారు.

గతంలో తన పేరు శిలాఫలకంపై కింద వేశారని ఇప్పుడు కూడా తిరిగి అదే తప్పు చేశారని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు విమర్శించారు. తాను ఎంఎల్ఎగా ఉండగా అధ్యక్షత స్థానం ఇవ్వాలని, ప్రొ టోకాల్ తుంగలో తొక్కి నట్లు ధ్వజమెత్తారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

ప్లాట్లను ప్రారంభిస్తున్న ఎంఎల్‌సి తోట, చైర్‌పర్సన్ రాణి తదితరులు

దాతలకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ సిబ్బంది

నిత్యాన్నదానానికి రూ.1లక్ష విరాళం

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి దాత బుధవారం విరాళం అందజేశారు. విజయవాడకు చెందిన బండారు కష్ణప్రసాద్, అరుణకుమారి దంపతులు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించికున్నారు. అనంతరం స్వామి వారికి నిత్యాన్నదాన నిధికి రూ.1,00,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు, ఛైర్మన్ గుత్తుల నాగబాబు తెలిపారు వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం బహూకరించారు.

ఎన్నికల నియమావళి పై అవగాహన

ప్రజాశక్తి -మామిడికుదురు

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల 2024 సందర్భంగా పాశర్లపూడి, మామిడికుదురు పంచాయతీ లలో బుధవారం వివిధ పార్టీల నాయకులు, ప్రజలకు ఎన్నిక నియమావళి పై పి.గన్నవరం సిఐ డి. ప్రశాంత్ కుమార్ అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా సిఐ ప్రశాంత్‌కుమార్, నగరం ఎస్ ఐ సురేశ్ మాట్లాడుతూ ఎన్నికల నియమావలళి పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పెంచ్ లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

అవగాహన కలిపిసున్న పి.గన్నవరం సి ఐ

ఢిల్లీలో రైతుల నిర్బంధంపై నిరసన

ప్రజాశక్తి-అమలాపురం

ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేయడం కోసం, రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా రైతు కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్తంభం సెంటర్ వద్ద బుధవారం నిరసన తెలియజేశారు కార్యక్రమంలో ఎఐటియుసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కె.సత్తిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు రెడ్ కార్పెట్లు పర్చి ఆహ్వానం పలుకుతూ దేశానికి వెన్నుముక అన్నదాత రైతులను ముల్లకంచెలు వేసి నిర్బంధాన్ని ప్రయోగించడం అత్యంత నీచమైన చర్యని అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగ ఉద్యమం నేపథ్యంలో మోడీ ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతును నిండా ముంచి హామీలను అమలు చేయకుండా వందలాది మంది రైతులకు ప్రాణాలు బలిగొన్న నరేంద్ర మోడీ రాబోయే కాలంలో మూల్యం చెల్లించక తప్పదని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల నాయకులు పెద్దిరెడ్డి రాము, గడ్డం ప్రభాకర్ రావు, చెల్లుబోయిన తాతారావు, నిమ్మకాయల శ్రీను, కె.రామకృష్ణ, జంపన ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, వ్యవసాయంకార్మిక, ప్రజాసంఘాల నిరసన

సమస్యల పరిష్కారానికి జెఎసి నిరసన

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక సంఘాల సమస్యలు పరిష్కారించాలంటు ముమ్మిడివరం తాలూకా జెఎసి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపింది. రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు బుధవారం తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనలో భాగంగా ముమ్మిడివరం తాలూకా జెఎసి అధ్యక్షుడు సుంకర శ్రీహరి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. జె..సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులకు అమలు చేయవలసిన డిఎ, ఎరియర్స్, పిఆర్‌సిలను విడుదల చేయాలని, విడుదలలో జాప్యాన్ని దష్టిలో ఉంచుకుని మధ్యంతర భతి 30 శాతం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసనలలో భాగంగా 15, 16 తేదీలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసనలు, 17న తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ఉదయం నుండి సాయంత్రం వరకు ధర్నా, ర్యాలీ లు నిర్వహించుటకు ప్రణాళికను రూపొందించామన్నారు. వీటిని విజయవంతం చేయడంలో ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మిక సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం డిమాండ్ల వినతిపత్రాన్ని తహశీల్దార్ శ్రీను నాయక్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి వీరాస్వామి, వజ్రపు బాబాయ్, బిర కష్ణమూర్తి, సిలారపు శ్రీనివాసరావు, సిహెచ్‌తిరుపతి రావు, పెదపూడి రామదాసు, కె.మన్యం, పి.హిమ బిందు, ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగుల జెఎసి

పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పేదల సంక్షేమానికి పీపుల్ సర్వీస్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం అని ఒఎన్జిసి ఆల్ ఇండియా ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సంఘం చైర్మన్ కె.సత్యనారాయణ అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని డా.బి ఆర్ అంబేడ్కర్ కన్వెన్షన్ హాలు నందు సంస్థ గౌరవ అధ్యక్షుడు టి నాగ రాజారావు అధ్యక్షతన బుధవారం సంస్థ సభ్యులు ఎన్.స్టీఫెన్ బాబు కుటుంబ సభ్యులు సమకూర్చిన దుప్పట్లు మరియు చీరలను మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు మరియు నగర పంచాయతీ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్యనారాయణ చేతులు మీదుగా 150 మందికి అందజేశారు. ఎంఇఒ బి.రమణశ్రీ, వ్యవస్థాపక అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు, ఒఎన్జిసి అధికారి యస్.రాజకుమార్ ప్రసాద్, ఎంఆశీర్వాదం పుల్లెపు వెంకటేశ్వరరావు స్పందన వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

దుప్పట్లు, చీరలు పంపిణీ చేసిన ఒఎన్‌జిసి ఎస్‌సి, ఎస్‌టి చైర్మన్

బోడసకుర్రు సర్పంచ్ విజయలక్ష్మి, నాగేశ్వరరావు దంపతులకు సత్కారం

సేవా పురస్కార గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేతులు మీదుగా ఉత్తమ సేవ పురస్కారాన్ని బోడసకుర్రు గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి, నాగేశ్వరరావు దంపతులను అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బోడసకుర్రు గ్రామం కమసాల మామిడిలో అభినందన సభ ఏర్పాటుచేసి బుధవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోసగంటి దుర్గారావు, మాజీ సర్పంచ్ దొమ్మేటి శ్యాం ప్రకాష్, చెలిబోయిన రమేష్, బత్తుల నకులరాజు, అయిల నాగేశ్వరరావు, చింతం శ్రీను, విప్పర్తి రామకృష్ణ, అంబటి లక్ష్మణరావు, సాపే భూషణం, నాగవరపు ఈశ్వరరావు, ముత్తా బత్తుల శ్రీమన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు

బాలోత్సవంలో నేతాజీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఆలమూరు

రాజమహేంద్రవరంలో ఇటీవల జరిగిన 'గోదావరి బాలోత్సవం' ఆలమూరు మండలంలో చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. దీంతో బుధవారం విజేతలను సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, కరస్పాండెంట్ ఎరుబండి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సత్యనారాయణ, యువ నేత వైసిపి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు మోటూరి సురేష్ విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో 9వ తరగతి విద్యార్థినులు బద్రిని కవితా రచనలో రెండవ స్థానం, శ్రావణి దిన పత్రికా పఠనంలో మూడవ స్థానం, 4వ తరగతి విద్యార్థి సతీష్ మట్టి బొమ్మలు చేయడంలో ప్రథమ స్థానం, 5వ తరగతి విద్యార్థిని ధనలక్ష్మి కథా రచనలో ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచారని కరస్పాండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిఫల్ సునంద, ఇన్చార్జి పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

అత్యాధునిక వసతులతో బస్‌కాంప్లెక్స్ టెర్మినల్

మంత్రి పినిపే విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురంలో నూతన బస్ కాంప్లెక్స్ టెర్మినల్లు విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ మాదిరిగా అత్యాధునిక వసతులతో నిర్మించనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ ప్రాంగణములో సుమారు రూ.45 కోట్ల అంచనా వ్యయంతో ఎపి రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న అత్యాధునిక స్టేషన్ బస్సు కాంప్లెక్స్ టెర్మినల్‌కు మంత్రి విశ్వరూప్, ఎపిఎస్ ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్.ద్వారకా తిరుమలరావు జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.గోపీనాథ్ రెడ్డి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా స్థాయికి తగిన రీతిలో ప్రజల ప్రయాణానికి సౌకర్యవంతంగా ఉండేందుకే అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ అత్యాధునిక బస్ స్టేషన్ టెర్మినల్ నిర్మాణం కొరకు తొలి దశలో రూ.5 కోట్ల నిధులు రాష్ట్ర రవాణా శాఖ ద్వారా కేటాయించామన్నారు. ప్రస్తుతం ఉన్న కాంప్లెక్స్ భవనాన్ని తొలగించి దాని స్థానే అత్యాధునిక బస్ స్టేషన్ కాంప్లెక్స్ టెర్మినలను 24 ప్లాట్ ఫారాలతో పాటుగా మూడు అంతస్తులు ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో టెండర్లు పిలిచి కమర్షియల్ కాంప్లెక్స్ భవనాలు నిర్మిస్తారన్నారు. పూర్తి స్థాయిలో అన్ని వసతులతో ఈ టెర్మినల్ నిర్మించనున్నట్లు మంత్రి విశ్వరూప్ స్పష్టం చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ బస్ కాంప్లెక్స్ టెర్మినల్ 9 నెలల కాలంలో పూర్తి చేసి అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. మూడు అంత స్తులను ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యంతో ప్లానింగ్ తో నిర్మించి కమర్షియల్‌గా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కాంప్లెక్స్ భవనం అన్ని అత్యాధునిక వసతులతో విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ మాదిరిగా రూపు దిద్దు కోనున్నదని మంత్రి తెలిపారు. ఎపిఎస్ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్.ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా ఒకటి రెండు మూడు అంతస్తులను ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యంతో టెండర్లు పిలిచి కమర్షియల్ భవనాలను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఇళ్ల వెంకటేశ్వరరావు, బొమ్మి ఇజ్రాయిల్, ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ ఆర్‌విఎస్. నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దంగేటి డోలా మణి రుద్ర, పురపాలక సంఘ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, పట్టణ అధ్యక్షులు సంసాని నాని, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్, వక్ఫ్ బోర్డ్ షేక్ అబ్దుల్ ఖాదర్ స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మంత్రి విశ్వరూప్,ఆర్‌టిసి ఉన్నతాధికారులు

ఇవిఎంల భద్రతకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవిఎం) భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఎన్నికల సిబ్బందిని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు ఆదేశించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ కళాశాలలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో మూడో అంతస్తు లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచిన ఇవిఎం, వివిప్యాట్లను బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు స్ట్రాంగ్ రూమ్ తాళాలను, సీళ్ల మరియు సిసి కెమెరాల పనితీరును సంబంధిత రెవెన్యూ ఎన్నికలు,అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను నిశితంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ పత్రాల యూనిట్, ఓటరు వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ యూనిట్ ల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ప్రతి నెల ఇవిఎం, వివిప్యాట్ గోదాములను క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నామన్నారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతిని ధులతో నిశితంగా పరిశీలించడం జరుగుతుందని డిఆర్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ బి.శ్రీనివాస్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్‌తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం కామనగరువు పంచాయతీ పరిధిలోని ఆమని ఆటో మొబైల్స్ గోడౌన్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ముదురు కాలువలో ఎగుర్తు తెలియని మగ మృతదేహాన్ని స్థానికులు బుధవారం గుర్తించారు. సమాచారం అందుకున్న అమలాపురం తాలూకా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుని వయస్సు 40 నుంచి 50 ఏళ్ల మధ్యలో ఉంటుందన్నారు. కేసు నమోదు చేశామని తెలిపారు. మృతుని వివరాలు తెలిస్తే 9440796562, 9440796525 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఉప్పలగుప్తంలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తంలో బుధవారం తెల్లవారు జామున జరిగిన అగ్ని ప్రమాదంలో కోలా సత్యవతికి చెందిన ఇల్లు దగ్ధమైంది. సత్యవతి ఇంటిలోని ఒక గదిలో ఇద్దరు పిల్లలతో నివసిస్తూ భోజనం హోటల్ నిర్వహిస్తుంది. తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించింది.సుమారు రూ.లక్ష ఆస్తినష్టం సంభవించింది. సమాచారం అందుకున్న ముమ్మిడివరం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది మంటలను ఆర్పారు.

సామాజిక సేవ చేసేవారికి గుర్తింపు

ప్రజాశక్తి -దేవరపల్లి

సమాజం పట్ల సామాజిక బాధ్యత కలిగి సేవ చేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని హోప్ థీలాజికల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ గ్రహీత గుడే శ్యామల దేవి అన్నారు. కృష్ణంపాలెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ట్రస్టు వృద్ధాశ్రమం నిర్వాహకురాలు శ్యామలాదేవి సేవలను గుర్తించి హోప్ థీలాజికల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమెకు డాక్టరేట్‌ను అందించారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభిస్తున్న రవీంద్రనాథ్

భాష్యంలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి భాష్యం స్కూల్లో ఇంటర్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో బుధవారం ప్రారంభమైంది. నల్లజర్ల, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, దేవరపల్లిలో భాష్యం ప్రాథమిక తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాప్ మాజీ డైరెక్టర్, రామన్నపాలెం హైస్కూల్ హెచ్‌ఎం పేరం రవీంద్రనాథ్ మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భాష్యం జోనల్ ఇన్‌ఛార్జి జివిఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ శారీరక మానసిక దృఢత్వానికి, పోటీతత్వాన్ని అలవర్చుకోవడానికి, ఏకాగ్రత పెంపొందించడానికి దోహదం చేస్తాయన్నారు. పరుగు పోటీలు, త్రో బాల్, లాంగ్ జంప్ వంటి 12 విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.పేరయ్య నాయుడు, షేక్ ఖాజా, శ్రీలక్ష్మీకాంతరావు, జబీనా, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

విద్యార్థి గగన్ మృతి బాధాకరం

ప్రజాశక్తి - తాళ్ళపూడి

తాళ్ళపూడికి చెందిన ఆరోతరగతి విద్యార్థి కొత్తా సందేశ్‌గగన్ మరణం చాలా బాధాకరమని వైసిపి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. విద్యార్థి మృతి విషయం తెలుసుకున్న ఆయన బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట ఎంపిపి బొల్లపల్లి పోసిరాజు, జిల్లా నాయకులు గూడా విజయరాజు, వైసిపి నాయకులు ఉన్నారు.

రాధాకృష్ణ విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-కడియం

కడియం మేకలదిబ్బ సెంటర్‌లో ప్రజా దీవెనలతో నూతనంగా నిర్మించిన ఆలయంలో రాధాకృష్ణ విగ్రహప్రతిష్టాపన బుధవారం ఘనంగా జరిగింది. అనంతరం అన్నదాన నిర్వహించారు. రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎంపిపి వెలుగుబంటి వెంకటసత్యప్రసాద్, జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కో-ఆర్డినేటర్ కందుల దుర్గేష్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు, డి ఆర్పాపురం కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ గిరిజాల రామతులసి, నాయకులు వెలుగుబంటి రఘురామ్, ముద్రగడ జమ్మి, గట్టి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

విగ్రహప్రతిష్టాపన పనులు ప్రారంభించిన మంత్రి వనిత

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం యర్నగూడెం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం విగ్రహ ప్రతిష్టాపన పనులను హోం మంత్రి తానేటి వనిత ప్రారంభించారు. యర్నగూడెంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

అభివృద్ధి, సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్‌ఎ.పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. మండలంలో పలు అభివృద్ధి పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. రూ.2.90కోట్లతో నిర్మించిన గుత్తెనదీవి 33/11 కెవి.సబ్ స్టేషన్‌ను ఎంఎల్‌ఎ ప్రారంభించారు. రాజమహేంద్రవరం-ఎస్ఇటిఎవిఎస్.మూర్తి, అమలాపురం-ఇఇ మోకా రవి కుమార్, ముమ్మిడివరం-డిఇఇఇ ఎ.వీరభద్రరావు, ఎఇ జి.సోమేశ్వరావు పర్యవేక్షణలో ఎంపిపి మోర్త రాణి మరియం జ్యోతి, జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు కార్యక్రమంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రూ.15లక్షలతో ఎదుర్లంక -గణేష్ నగర్ లో అగ్నికులక్షత్రియ కమ్యూనిటీ హాల్‌ను, రామాలయంపేట-విజయ దుర్గ సెంటర్ లో సతీష్ రాజు సొంత ఖర్చులతో చైతన్య శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్‌ను, రూ 7.41కోట్లతో 30 పడకల టి.కొత్తపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం ఎంఎల్‌ఎ ప్రారంభించారు. రూ.79.76కోట్లతో గోదావరిగట్టు రివర్మెంట్ వాలు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపనచేశారు. జగన్నన్న కాలనీలో 328 మందికి అర్హులైన లబ్దిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. రెడ్డి వారి పేటలో కమ్యూనిటీ హాల్ ను, రేవు వారి పేటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఎంఎల్‌ఎ సతీష్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకట పతిరాజు, ముదునూరి వరహాల రాజు, కోరుకొండ సత్యనారాయణ,మోర్త రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



గుత్తెనదీవిలో సబ్‌స్టేషన్ ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ సతీష్

కౌన్సిల్ దృష్టికి పలు సమస్యలు

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ పరిధిలోని చెత్త, దోమల విజృంభణ తదితర సమస్యలను కౌన్సిల్ దృష్టికి పలువురు కౌన్సిల్ సభ్యులు తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఛైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంఎల్‌ఎ జోగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అజెండాలోని 49,50,51 అంశాల చర్చకు వచ్చినపుడు వంగవీటి మోహనరంగా, మాజీ ఎంఎల్‌ఎ వివిఎస్ఎస్ చౌదరి, సావిత్రి బాయి ఫూలే, మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల ఏర్పాటు నేపధ్యంలో టిడిపి కౌన్సిల్ సభ్యులు మాట్లాడారు. గత సమావేశంలో వివిఎస్ఎస్ చౌదరి పేరు తొలగించాలని ఇప్పుడు ఆయన విగ్రహం పెట్టాలని అజెండాలో పొందుపరచడం రాజకీయ లబ్ధి కోసమా అని టిడిపి కౌన్సిలర్లు అన్నారు. అంబేద్కర్ ఒక్కరే రాజ్యాంగం రాయలేదని ఆయనకు అంత ప్రాధాన్యత ఇవ్వడమేంటని టిడిపి కౌన్సిలర్ గంగరాజు అనడంతో వైసిపి, టిడిపి కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో టిడిపి కౌన్సిలర్ గంగరాజు క్షమాపణ చెప్పాలని వైసిపి కౌన్సిలర్ లు కోరడంతో ఎంఎల్‌ఎ వేగుళ్ళ క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. స్థానిక బస్టాండ్ లోని పబ్లిక్ టాయిలెట్స్ మెయింటెనెన్స్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వినియోగించుకునే వారివద్ద నుండి గెజిట్ ప్రకారం డబ్బులు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని అనుమతులు లేని విగ్రహాలు తొలగిస్తామని ఎంఎల్‌సి అనడంతో అనవసరపు పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌ఎ వేగుళ్ళ సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి. రాము, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మడికి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిఐ, ఎస్ఐ

పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యల పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

రానున్న ఎన్నికల నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల పోలింగ్ కేంద్రాలను సీఐ ఎం.రామ కుమార్, ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ సిబ్బందితో కలిసి బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధి 18 గ్రామాల్లో ఉన్న 62 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సమస్యలు గుర్తించామన్నారు. ఇందులో అధిక శాతం సంతృప్తిగానే ఉన్నాయని, కొన్ని కేంద్రాల వద్ద ర్యాంపులు లేవని వారు తెలిపారు. అలాగే వికలాంగులు, వృద్ధులకు అసౌకర్యం కలగకుండా ఓటు వినియోగించుకునే విధంగా సిద్ధం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్ఐ, యోగా గురువు శ్రీనివాస్

150 మందికి దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట స్వామి వివేకానంద యోగ ఆశ్రమం ఆధ్వర్యంలో సమకూర్చిన 150 దుప్పట్లను అంబాజీపేట, గంగలకుర్రు, పుల్లేటికుర్రు, కె.పెదపూడి తదితర పరిసర ప్రాంతాలలో అనాథలకు, వృద్ధులకు ఎస్ఐ కె. చిరంజీవి చేతుల మీదుగా అందజేశారు. ఎస్ఐ మాట్లాడుతూ అభాగ్యులకు,వృద్ధులకు యోగ ఆశ్రమం వాసులు అందజేయడంను నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ యోగ గురువు ఆకుల శ్రీనివాసు సేవలను ఎస్ఐ, పలువురు అభినందించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి తదితరులు

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-కొత్తపేట

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు ఎపి ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ సీజీఎఫ్ నిధులు రూ.1 కోటి 60 లక్షలతో నవీకరించనున్న కొత్తపేట మండలం వానపల్లి పల్లాలమ్మ అమ్మవారి ఆలయ రాజగోపురం, ముఖ మండపాల ప్రారంభోత్సవం, ప్రాకార మండప శంకుస్థాపన కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు నేమాని భాస్కర రామంతో కలిసి ఎంఎల్‌ఎ బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కామిశెట్టి అమన్ నాయుడు, బండారు రాజా, మార్గన గంగాధర్ రావు, గూడపాటి రమాదేవి, ముత్యాల వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

'శ్రీవిద్య' టీచర్స్ బోధన ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని నర్సిపూడి శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ టీచర్ల బోధన ప్రశంసనీయమని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, సర్పంచ్ గుణ్ణం రాంబాబు పేర్కొన్నారు. జాతీయ స్థాయి టీటీ పోటీలలో 145 స్థానం, జోనల్ స్థాయిలో మూడో స్థానం పొందడానికి ఇంతటి ప్రతిభ కనబరచిన 9 మంది టీచర్స్‌ కు అభినేత కామిరెడ్డి గాంధీ ఆధ్వర్యంలో బుధవారం వారి సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు. 10 లక్షల మంది విద్యార్థుల్లో శ్రీవిద్య కు చెందిన 5 గురు ఉత్తమ ప్రతిభ కనబరిచి చాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, సర్పంచ్ కందికొట్ల శ్రీనివాసరావు, వైసిపి నేత పెంటపాటి వెంకటేశ్వర్లు, వివిధ విద్యా సంస్థల అధినేతలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

యువతతో టిడిపి నేతల సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం జనుపల్లిలో టిడిపి నాయకులు పోతుల సుభాష్ చంద్రబోస్ స్వగృహంలో నియోజకవర్గంలోని యువతతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ద్వారా నిరుద్యోగ యువత కు నిరుద్యోగ భృతి కల్పిస్తారని, చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారని అన్నారు. రానున్న రోజుల్లో భారీగా ఉద్యోగావకాశాలు పెరిగే విధంగా చంద్రబాబు చర్యలు తీసుకుంటారన్నారు. యువత ఎన్నికల్లో అందరూ కలిసి పనిచేసి టిడిపి, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని యువతకు పిలుపునిచ్చారు.

కేశవరంలో ఎన్నికలకు సిద్ధం

ప్రజాశక్తి - మండపేట

కేశవరంలో మట్టి, గ్రావెల్ దోపిడీపై జరిగిన సవాళ్ల ప్రతిసవాళ్ల నేపథ్యంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావులు కేశవరంలో ప్రయివేటుగా ఎన్నికలు జరిపేందుకు సిద్ధమయ్యారు. బుధవారం స్థానిక వ్యాయామశాల సమీపంలోని ఎమ్మెల్సీ తోట ఛాంబర్ వికేంద్రకు సమక్షంలో విధివిధానాలు రూపొందించేందుకు సమావేశమయ్యారు. తొలుత ఉద్ధరా వారి పదవులకు రాజీనామా చేసి వ్యక్తిగతంగా పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. ప్రయివేట్ ఎలక్షన్ విధివిధానాలు రూపొందించిన వెంటనే వారి వారి అధినేతలనుంచి అంగీకారం తీసుకుంటామన్నారు.

జెఇఇ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -మామిడికుదురు

జెఇఇ మెయిన్ -2024ఫలితాల్లో మామిడికుదురుకు చెందిన బాలం సాయి దుర్గా మహేష్ 99.57పర్సంటేజ్ సాధించారు. మహేష్ కాతేరు తిరుమల కళాశాల్లో చదువుతున్నారు. మొగలికుదురు కు చెందిన ఎమ్ తాతిక్ షేక్ సాయి 99.43పర్సంటేజ్ సాధించారు సాయి రాజమహేంద్రవరం షిర్డీ సాయి కళాశాల లో చదువుతున్నారు.

క్రీడల్లో నైపుణ్యత పెంపునకు చర్యలు

ప్రజాశక్తి -రావులపాలెం

క్రీడల్లో నైపుణ్యత పెంపునకు చర్యలు చేపడతామని ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి (వీర్రెడ్డి) వెంకట రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడలు జిల్లాల విభాగాల్లో మగిరినాయి సిఎం జగన్ పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.కబడ్డీ రాష్ట్రంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన నలుగురు విద్యార్థులను మరింతగా తీర్చిదిద్దాలంటూ సిఎం జగన్ ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్‌కు అప్పగించారు. లాంగ్ టర్మ్ కోచింగ్‌లో భాగంగా ప్రొ కబడ్డీ క్యాంప్ కి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమన్, బాలకృష్ణారెడ్డి అలాగే ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కోచింగ్ క్యాంపుకు సంధ్య, సతీష్ లను అప్పగించారు.కబడ్డీ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ తమ అసోసియేషన్ కు నలుగురు క్రీడాకారులను అప్పగించి మరింతగా తీర్చిదిద్దాలని చెప్పిన దానికి కట్టుబడి ఉన్నామన్నారు. త్వరలో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ తరఫు నుండి ప్రొ కబడ్డీ తరఫు ఆంధ్ర కబడ్డీ లీగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు విర్రి వెంకట రెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీకాంత్, వైజాగ్ సెక్రెటరీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వచ్చే మార్చి 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆలమూరు మండల న్యాయ సేవాధికార సంఘం చైర్మన్, ఇంచార్జి సివిల్ కోర్టు జడ్జి బి. నాగేశ్వరరావు నాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం పోలీస్ శాఖ అధికారులతో స్థానిక సివిల్ కోర్టులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముమ్మిడివరం కక్షిదారుల కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసు కోవాలని ముమ్మిడివరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రహంతుల్లా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముమ్మిడివరం జూనియర్ సివిల్ ప్రాంగ ణంలో మార్చి 3న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు రాజీ పడ దగు కేసులైన సివిల్, క్రిమినల్, ఎంసి, డివిసి, ఎన్ఐ యాక్ట్, ల్యాండ్ కేసులు(సివిల్) బిఎస్‌ఎన్‌ఎల్ బ్యాంకుల సంబంధించిన కేసులు రాజీ చేసుకోవచ్చునన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి -ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం చంద్రపురానికి చెందిన నారాయణ రూ.10 లక్షలు విరాళంగా ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు ఆలయ సహాయ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్ లకు అందజేశారు. దాతను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం చేయించారు దాతకు తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నూతన సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని హసన్‌బాద ఎన్‌ఆర్‌జిఎస్ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనాన్ని వైసిపి ఇంచార్జి పిల్లి సూర్యప్రకాష్ ప్రారంభించారు. గ్రామసర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ మాట్లాడారు. హెల్త్ సెంటర్ ను ఎంపిపి అంబటి భవాని ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రాన్ని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు యన్నం దేవి, ఉప సర్పంచ్ నీలాదేవిభవాని, అగ్రికల్చర్ ఎఇ, ఐసిడిఎస్ సెల్ రాజు,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

CHANGE OF NAME

I, **MUPPIDI THERESAMMA** (New Name), W/o. MUPPIDI SURYA RAO, Previously Called **MUPPIDI SAROJINI** (Old Name), Hindu, Female, aged 70 years, Resident of Door No. 13-12-105, Indira Nagar, Nidadavole, East Godavari District - 534 301, Andhra Pradesh. I have changed my name from **MUPPIDI SAROJINI** (Old Name) to **MUPPIDI THERESAMMA** (New Name). Hence after all my documents and correspondence will be continue with my new name **MUPPIDI THERESAMMA.**

పోస్టల్ పాస్‌బుక్ పోయినది

డి. 14-02-2024 ధర్మాడి వెర్రమ్మ, భర్త: మీరయ్య (లేటు), ముమ్మిడివరం మండలం, లంకా ఆఫ్ ఠాణేలంక పంచాయతీ, కూనలంక గ్రామ వాసిని. మాది గోదావరి పరివాహక ప్రాంతం. ఇటీవల వచ్చిన వరదలకు మా ఇల్లు నీట మునిగిపోయింది. అందులో ఉన్న A/C నెం 3430048789 నెం. గల పోస్టల్ పాస్‌బుక్ పోయినది. దీనిపై పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసి ఉన్నాను. కావున నాకు సంబంధిత శాఖ వారు డూప్లికేట్ పాస్‌బుక్ ఇప్పించవలసిందిగా కోరుచున్నాను.

ధర్మాడి వెర్రమ్మ, భర్త: మీరయ్య (లేటు)
ముమ్మిడివరం మండలం
లంక ఆఫ్ ఠాణేలంక, కూనలంక
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9603086880

సవరణ

నా PASSPORT లో నా తండ్రి పేరు BIKKINA VEERA VENKATA SATYANARAYANA బదులుగా BIKKINA VENKATA SATYANARAYANA గా తప్పు వచ్చినది. ఇకపై అన్ని రికార్డులలో BIKKINA VEERA VENKATA SATYANARAYANA గా ఈ సవరణ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియ జేయుచున్నాను.

***PASSPORT* వివరములు**
BIKKINA JAGADISH CHOWDARY
Passport No: K9236582
Fill No: VS05W1000925912
Issue Date: 04-01-2013
Visakhapatnam

BIKKINA JAGADISH CHOWDARY
Aadhar No: 2946 2133 0606
1-204, Main Road, Chodavaram - 533255
Ramachandrapuram Mandal
Dr. B.R.Ambedkar Konaseema Dist., A.P.
Cell: 9573826666

పేరు సవరణలు

నా PASSPORT లో నా పేరు, నా భార్య, తల్లిదండ్రుల ఇంటి పేరు (SURNAMES) **NUNE** బదులుగా **NUNI** తప్పు వచ్చినది.

Name : **NUNE** Subbarao
Spouse : **NUNE** Satya Sunitha
Mother : **NUNE** Anantha Lakshmi
Father : **NUNE** Satyanarayana

ఇకనుండి పై విధముగా సవరించడం జరిగిందని ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయుచున్నాను.

NUNE SUBBA RAO
Aadhar No: 6501 0962 2549
34-16-48/5, Vijayalaxmi Nagar
Mandapeta - 533308
Dr. B.R.Ambedkar Konaseema Dist.
Cell: 9989139999

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 222/2019

పిటీషన్:
యలక సూరిబాబు . . . వాది
అండ్:
పిల్లారిశెట్టి మధుబాబు . . . ప్రతివాది

టు:
ప్రతివాది: Pillarisetty Madhu Babu, S/o Krishnarao, Hindu, aged about 50 years, business, residing at D.No.7-14-5/1, Manasa Ritz, Siddardha Nagar, Kakinada Urban, Kakinada- 533 003, East Godavari District.

దావానమను

పై నెంబరు దావాను వాది రిజిస్టర్ క్రయ చీటీ చేయు నిమిత్తం, పూర్తి ఆధారంగా ప్రతివాది పై దాఖలు చేసియుండిరి. కాగా పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు దావా సమను నిమిత్తం ది:12-03-2024 దీ ఉదయం వాయిదా వేసినారు. కావున మీరు సదరు తేదీన మీరు గాని మీ వకీలు గాని ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట ఉ|| 10-30 గం||లకు హాజర్ పైనా ఆక్షేపణలు ఉన్నచో తెలప వలసినది. ఇందులకు లేనిచో మీ పరోక్షముగాను తీర్మానించడం మరియని ఇందు మూలంగా తెలియపరచడమైనది.

లంక జగన్నాథం
లంక పార్వతీశ్వర్
న్యాయవాదులు, అనకాపల్లి
తే: 06-02-2024

మహారాజశ్రీ కాకినాడ 4వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S. 10/2019

Between:
దుర్వాసుల వెంకట నాగ సూర్యకుమారి
ప్రగాఢ . . . వాదులు
AND
The P and N Associates, rep. by its Managing Partner: పాతూరి సత్యనారాయణమూర్తి, ప్రగాఢ . . . ప్రతివాది

To:
6. పాతూరి శర్మరేవరవు, S/o. (late) సత్యనారాయణ మూర్తి, డో.నెం. 2-14-13/14, ఫ్లాట్ నెం. U/6, 5వ ఫ్లోర్, గీతాంజలి రెసిడెన్సీ, వెంకటనగర్, కాకినాడ.
7. బలసు సూర్య అచ్యుతవతి, W/o. సత్యం, D/o. (late) సత్యనారాయణమూర్తి, డో.నెం. 2-14-13/14, ఫ్లాట్ నెం. U/6, 5వ ఫ్లోర్, గీతాంజలి రెసిడెన్సీ, వెంకటనగర్, కాకినాడ. . . . ప్రతివాదులు

పై నెంబరు దావా వాదులు Specific Performance Registered Development Agreement dated 28-3-2009 ప్రకారం దావా దాఖలు చేసియున్నారు. పై కోర్టు నుండి సమన్లు జారీ చేసినను వ్యక్తిగతముగా ప్రతివాదులకు అందలేదు. కావున సదరు విషయమై మీకు ఏమైనా అక్షేపణలు ఉన్నచో వాయిదా తేది. 01-3-2024 ఉదయం గం|| 10.30 నిలకు పై కోర్టు వారి ఎదుట హాజరు పరిచి ఆక్షేపణలు తెలుపని ఎడల ప్రతివాదులను సదరు దావా మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేసినది.

డి.ఎల్.నరసింహారావు
ఎస్.(డి) ఉమాదేవి, అడ్వకేట్స్
డోర్ నెం. 7-6-23/2, ప్రకాశం వీధి
రామారావుపేట, కాకినాడ
సెల్: 9948403332

నోటీసు

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No. 2 of 2017

Between:
Palatla Veera Kumar & another ...Plaintiffs
AND
Pillarisetti Ratnamala & 3 Others ...Defendants

To:
3rd Defendant: Pillarisetti Bharathi, D/o. Venkata Rangarao, aged 49 years, Employee, D.No. 22-66, Road No.2, Near National High School, R.K.Nagar, Malkajgiri, Medchal Malkajgiri District - 500047, Telangana. Medchal Malkajgiri PDJ Court Limits.
4th Defendant: Pillarisetti Nagarjuna, S/o. Venkata Rangarao, aged 51 years, Employee, D.No. 22-66, Road No.2, Near National High School, R.K.Nagar, Malkajgiri, Medchal Malkajgiri District - 500.

పై నెంబరు దావాలో మరియు ఇంజక్షన్ పిటిషన్ I.A. No. 13 of 2017 లలో మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు, నోటీసులు పంపినను మీకు అందుట లేదు కావున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీరు ది. 26-2-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట వ్యక్తిగతముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెను. లేని ఎడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్పు చెప్పబడును.

సారా రామచంద్రరావు
సారా మురళీ శ్రీనివాస్
న్యాయవాదులు, సారాయి వీధి, పెద్దాపురం
పెద్దాపురం సెల్: 9885071506
14-2-2024 8555003100

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, East Godavari Division
Tenders invited from contractors for NIT No. 183 to 193/2023-24, Dt: 13-02-2024 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 11 works Est. cost of Rs. 3.40 Lakhs to Rs. 16.00 Lakhs.
Last date for receipt of tender Dt: 22-02-2024 upto 4.00 PM
Note: For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457
Sd/- **B.RADHAKRISHNAIAH**
Executive Engineer, APEWIDC, Kakinada

SANDHYA INSTITUTE OF PHYSIOTHERAPY & REHABILITATION
A Unit of SIMS Group of Institutions, GUNTUR.
R.R.Road, KAKINADA-533001, Ph: 9581394444, 9703984444
ADMISSION NOTIFICATION (2023-24)

COURSE	ELIGIBILITY
MPT (Master of Physiotherapy)	B.P.T.
BPT (Bachelor of Physiotherapy)	Intermediate with Science Group